www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
20 సెప్టెంబర్ 2023


# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.



సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం

- ఎన్నో ఏళ్ల కలను సాకారం చేసిన నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,టపాకాయలు కాల్చి,స్వీట్స్ పంచిన బిజెపి మహిళా నాయకులు, కార్యకర్తలు

2



## బోడుప్పల్ లో మంత్రి మల్లారెడ్డి కి నిరసన సెగ

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో పలు డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రి మల్లారెడ్డి కి నిరసన సేగా ఎదురైంది.

2



## 'సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు'

షాద్ నగర్ పట్టణంలోని మండల తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో గత తొమ్మిది రోజుల నుంచి అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు ఆశా వర్కర్ యూనియన్ తరపున మంగళవారం సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

4





# ఎస్సి వర్గీకరణ బిల్లుపై నాన్చుడు ధోరణి వీడనాడాలి

- జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్ నాయకుల ధర్నా
- పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింప చేయాలి
- మండల అధ్యక్షుడు పరుశురాం

**మేడ్చల్,విశాలభారతి:**

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆపదింపజేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు జాతీయ కళా మండలి అధ్యక్షుడు ఎన్.వై అశోక్, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మండల అధ్యక్షులు పరుశురాం ఆధ్వర్యంలో మేడ్చల్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వర్గీకరణ బిల్లును వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాదిగలంతా కలిసి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పరుశురాం మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ బిల్లుపై ఎందుకు మౌనం వహిస్తుందో అర్థం కావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ప్రవేశపెట్టేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిచేవాళ్ళని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కేశపాక రామచందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బాలకృష్ణ, కొమ్ము ప్రభాకర్, బి. నవీన్, శివకుమార్, రామకృష్ణ, మహేష్, భానుచందర్, సునీల్, రమేష్ బాబు, బాల నరసింహ, డి స్వామి, పి.నరసింహ, ఎర్రోళ్ల రమేష్ ,పద్మారావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు...



2

## ఘనంగా ఎమ్మెల్యే 'జీఎంఆర్' జన్మదిన వేడుకలు

- పంచముఖి హనుమాన్ ఆలయంలో పూజలు
- నిజాముద్దీన్ షహీద్ దర్గా, చర్చిలో ప్రార్థనలు
- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

## సినిమా తరహాలో హత్య

- కాళ్లతో తొక్కిపట్టి వరి చేను నీటిబురదలో తలకాయ ముంచి.
- ఊపిరి ఆడకుండా చేసి హత్య.
- అక్కడే నీటి బురదలోనే పాతి పెట్టిన వైనం.
- కేసును ఛేదించిన సైబరాబాద్ పోలీసులు.
- నిందితుల అరెస్టు రిమాండ్..



2

# సినిమా తరహాలో హత్య

- కాళ్లతో తొక్కిపట్టి వరి చేను నీటిబురదలో తలకాయ ముంచి.
- ఊపిరి ఆడకుండా చేసి హత్య.
- అక్కడే నీటి బురదలోనే పాతి పెట్టిన వైనం.
- కేసును ఛేదించిన సైబరాబాద్ పోలీసులు.
- నిందితుల అరెస్టు రిమాండ్..



**షాద్ నగర్, విశాలభారతి:**సినిమా స్టైల్ లో మర్డర్. పక్క ప్లాన్ ప్రకారం కాళ్లతో తొక్కి పట్టి వరిచేను నీటి బురదలో తలను ముంచి ఊపిరాడకుండా చేసి ప్రాణం తీసి చివరికి అదే బురదలో పాతిపెట్టిన కేసును షాద్ నగర్ పోలీసులు ఛేధించారు. మంగళవారం షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి మీడియాకు హత్య వివరాలు తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తేదీ 29/ 8 /2023 రోజున తన సోదరుడు కరుణ కుమార్ మిస్సింగ్ అయ్యాడని మృతుని అన్న బీహార్ రాష్ట్రానికి చెందిన దీపక్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. మృతునికి తెలిసిన రంజిత్ కుమార్ అనే వ్యక్తి పక్కా ప్లాన్ ప్రకారం హత్య చేయాలని ప్లాన్ చేసి తేదీ 15/8/2023 న తాము పనిచేస్తున్న కేశంపేట మండలంలోని నిడదవెల్లి గ్రామం నుండి జూలపల్లి వెళ్లే రోడ్డులో వరి చేను పొలం దగ్గరికి పిలిపించుకొని కాళ్లు, చేతులు కట్టేసి వరి చేను నీటి బురదలో తలకాయ ముంచి ఊపిరాడకుండా చేసి హత్య చేసి అదే బురదలో పాతిపెట్టి వెళ్లిపోయారు. అయితే రంజిత్ కుమార్ కూతురు విషయంలో కరుణ కుమార్ అసభ్యంగా ప్రవర్తించేవాడని తన కూతురు నుదుటిపై సింధూరం లాంటి బొట్టు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తుండటంతో తమ పరువు ఎక్కడ పోతుందోనని హత్య చేసినట్టు పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితులపై 302, 201 ,34 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ హత్య కేసులో రంజిత్ తో పాటు మంతోష్ కుమార్, దబ్లు కుమార్ అనే వ్యక్తులను కూడా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మొత్తం ఐదుగురు నిందితులు ఉండగా ఇద్దరు మైనర్లు కావడంతో వారి వివరాలను మీడియాకు చూపించని నేపథ్యంలో జువైనల్ హోమ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో షాద్ నగర్ ఏసిపి రంగస్వామి, షాద్ నగర్ రూరల్ సీఐ లక్ష్మీరెడ్డి, కేశంపేట ఎస్సై వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే 'జీఎంఆర్' జన్మదిన వేడుకలు

- పంచముఖి హనుమాన్ ఆలయంలో పూజలు
- నిజాముద్దీన్ షహీద్ దర్గా, చర్చిలో ప్రార్థనలు
- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు పటాన్ చెరు పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని పంచముఖి హనుమాన్ దేవాలయం, హజ్రత్ సయ్యద్ నిజాముద్దీన్ షహీద్ దర్గా, చర్చిలలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్ మాట్లాడుతూ.. అను నిత్యం, అనుక్షణం ప్రజల సంక్షేమానికి పాటుపడే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పటాన్ చెరు నియోజకవర్గం అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు కలకాలం వర్ధిల్లాలని వారు అభిలాషించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఆసుపత్రి సలహా సంఘం సభ్యులు సీనయ్య, పార్టీ నాయకులు జగన్ ముదిరాజ్, సయ్యద్ భాయ్, గుండమెళ్ళ రాజు, వినోద్, షకీల్, అజ్మత్, విద్యాసాగర్, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







# మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం

- ఎన్నో ఏళ్ల కలను సాకారం చేసిన నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,టపాకాయలు కాల్చి,స్వీట్స్ పంచిన బిజెపి మహిళా నాయకులు, కార్యకర్తలు
- మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన మోదీ కి ధన్యవాదాలు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి విశాల భారతి :**
నూతన పార్లమెంట్ భవనంలో మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, మహిళా నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి , కాంటెస్టెడ్ కార్పొరేటర్ సింధురెడ్డి,రాధాకృష్ణ యాదవ్ , మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ పద్మ,జిల్లా నాయకురాలు వరలక్ష్మి,వినితా సింగ్, డివిజన్ ప్రెసిడెంట్ అరుణ,కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,టపాకాయలు కాల్చి,స్వీట్స్ పంచి మహిళలకు అభినందనలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33 శాతం సీట్లు కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందటం మనమందరం గర్వించదగ్గ విషయమన్నారు.1996లో మొదటగా మహిళా రిజర్వేషన్ బిల్లును అటల్ జీ హయాంలో చాలాసార్లు పెట్టారని,కానీ అప్పట్లో సరైన బలం లేక ఆమోదం కాలేదని,ఇప్పుడు మోదీ హయాంలో (నారీ శక్తి వందన) పేరుతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్త్రీలకు హక్కులు కల్పించే బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం , మన స్త్రీలను మనం గౌరవించినట్లుగా భావించాలన్నారు.ఈ కార్యక్రమంలోమేరీ,విజయలక్ష్మి, పార్వతి,సుజాత,సీనియర్ నాయకులు వినోద్ రావు, చంద్రశేఖర్ యాదవ్,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు,

# అంగన్వాడీల సమ్మెకు ఆశా వర్కర్లు మద్దతు



**షాద్ నగర్, విశాలభారతి:**షాద్ నగర్ పట్టణంలోని మండల తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో గత తొమ్మిది రోజుల నుంచి అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు ఆశా వర్కర్ యూనియన్ తరపున మంగళవారం సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చెక్కల లలిత మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల నిరవధిక సమ్మె విరమింపచేసి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో అంగన్వాడీల ఉద్యమానికి మేము మద్దతుగా నిలబడి ఉద్యమాన్ని ఇంకా పెద్ద ఎత్తున నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు శ్రీదేవి, మమత, జయ గౌడ్, పద్మ, పుష్ప, తులసి, నిర్మల, భారతి ,చంద్రకళ, మల్లేశ్వరి, శారద, మంజుల, ఆశ యూనియన్ నాయకులు పార్వతి, కీర్తన, మహేశ్వరి, మల్లేశ్వరి, మౌనిక, మాధవి, అరుంధతి, స్వరూప, శ్రీదేవి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ లో మంత్రి మల్లారెడ్డి కి నిరసన సెగ

- వాక్స్ బోర్డు సమస్యను తీర్చాలంటూ మంత్రిని నిలదీసిన మహిళలు.
- బిజెపి బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట.

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో పలు డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రి మల్లారెడ్డి కి నిరసన సేగా ఎదురైంది. ఆర్ఎన్ఎస్ కాలనీలో శంకుస్థాపనకు హాజరైన మంత్రి మల్లారెడ్డిని స్థానిక మహిళలు అడ్డుకొని స్థానికంగా ఉన్న తమ వాక్స్ బోర్డు సమస్యను తీర్చాలంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ముందే బిఆర్ఎస్ నాయకులకు బిజెపి నాయకులు మధ్య తోపులాట జరిగింది. బిజెపి నాయకులకు మద్దతుగా మహిళలు నిలిచారు. మంత్రి మాట్లాడుతూ వాక్స్ బోర్డ్ సమస్యను తీర్చేది తమ ప్రభుత్వమే మేమే తీరుస్తామంటూ మహిళలకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు.



# ఘనంగా ప్రారంభమైన వినాయక చవితి వేడుకలు

**నిత్యాన్నదానం, హారతి**





**ఓయూ,విశాలభారతి:**గణపతి నవరాత్రులను పురస్కరించుకుని సికింద్రాబాద్ చిలకలగూడా మున్సిపల్ మైదానంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టేడ్ ఎమ్మెల్యే బండపల్లి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా మండపంలో మహా గణపతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేక అలంకరణలు చేసి మండపంలో గణనాథుడిని ప్రతిష్ఠించారు.ఈ సందర్భంగా బండపల్లి సతీష్ మాట్లాడుతూ. ప్రజలంతా సుఖసంతోషాలతో అనందంగా జీవించేలా చూడాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండేలా గణపయ్యను వేడుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు వర్గీల్ పండితులచే శాస్త్రీయంగా లక్ష పుష్పార్చన, మహా గణపతి హోమం, నవగ్రహ హోమం, కుంకుమార్చన, మహాలక్ష్మీ హోమం, సుబ్రమణ్య హోమం, చండికాపారమేశ్వర హోమం, రుద్రాభిషేకం, లక్షఫల నివేదన లాంటి పూజలు జరుగుతాయన్నారు. ప్రతితోజు మహా మండపం వద్ద గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు అన్నదాన కార్యక్రమం చేపడుతుమన్నారు. నవరాత్రులు పూజలందుకున్న గణనాధుడిని నిమజ్జనం అత్యంత శోభాయమానంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. లోకాకళ్యాణార్థం మొదటిసారి గణపతి లడ్డును వేలం వేయబోతున్నాం, నిమజ్జనం నాడు ఉదయం 10 గంటలకు లడ్డు వేలంపాట మొదలవుతుంది, లడ్డు ఎంతో మహిమలు కలదని, అంత మంచే జరుగుతుందనే నమ్మకంతో లడ్డుకి భక్తుల్లో నమ్మకం పెరిగిందని, లడ్డు దక్కించుకున్న వారి ఇంట్లో సిరిసంపదలు విరజిల్లుతాయని.. పసిడి పంటలు పండుతాయని బండపల్లి తెలిపారు. తొలి రోజున అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి మహా గణనాథుడిని దర్శించుకున్నారు.

# సిద్ధి వినాయక దేవాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక పూజలు



**పటాన్ చెరువిశాలభారతి :** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని పటాన్ చెరు మండల పరిధిలో రుద్రారం గ్రామ పరిధిలో గల ప్రసిద్ధ సిద్ధి వినాయక దేవాలయంలో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. గణనాథుని కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రష్వత్తంగా ప్రసిద్ధి చెందిన సిద్ధి గణపతి దేవాలయాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అన్నదాన సత్రం, రాజ గోపురాలు, దుకాణ సముదాయాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, ఎంపీటీసీ రాజు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఈవో మోహన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాడుదాం**
- **ఏఐఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ.**



**ఓయూ,విశాలభారతి:** బీహార్ రాష్ట్రం బెగుసరాయ్ నగరంలో సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ 1 తేదీ వరకు జరిగే ఏఐఎస్ఎఫ్ 30 జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని
ఉస్మానియా యూనివర్సిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఎదుట బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఓయూ అధ్యక్ష ,కార్యదర్శులు ఇరిగి లెనిన్ , నెల్లి సత్య మాట్లాడుతూ. అఖిల భారత విద్యార్థి సమాఖ్య భారతదేశంలో బ్రిటిష్ పాలన వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి ఎందరో విద్యార్థులు అమరులయ్యారని అని గుర్తు చేశారు. అదేవిధంగా స్వతంత్ర భారతదేశంలో కూడా భారత పౌరులందరికీ ఉచితమైన, నాణ్యమైన శాస్త్రీయ విలువలు పెంపొందించే విద్యా విధానం అందించాలని నిరంతరం విద్యార్థుల పక్షాన అనేక ఉద్యమాలు నిర్వహించిందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కాలంలో మేము అధికారంలోకి వస్తే కేజీ టు పీజీ ఉచిత విద్య ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను ఆక్స్ఫర్డ్, హార్వర్డ్ విశ్వవిద్యాలయాల స్థాయిలో అభివృద్ధి పరుస్తామని ప్రగల్బాలు పలికారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడమే కాకుండా అనేక ప్రభుత్వ పాఠశాలలను రేషనలైజేషన్ పేరుతో మూసివేసిందని ఉన్న పాఠశాలలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందలేకపోతున్నారని అన్నారు అంతేకాకుండా ఉన్నత విద్యారంగాన్ని కావలసిన న్ని నిధులు కేటాయించకుండా టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా యూనివర్సిటీలలో ఫీజులు పెంచి పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారని ఈ యొక్క విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ విద్యను కాపాడుటకై విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై ముప్పయోగ జాతీయ మహాసభలలో చర్చించి భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు, రాధాకృష్ణ, మధు, ప్రసాద్, ,రఘు, నికేష్, పృధ్వీ,ఉదయ్,సంతోష్, పాల్గొన్నారు.



# ఓయూలో మట్టి గణపతుల పంపిణీ

- **పర్యావరణ పరిరక్షణ కోసం పడుదాం**
- **హరిదీప్ రెడ్డి,రాం నరసింహ**

**ఓయూ,విశాలభారతి;** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి, భారస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు భారస పార్టీ యువజన నాయకులు కొప్పుల హారిదిప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సోమవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంనికి భారస పార్టీ రాష్ట్ర నాయకుడు, ఉస్మానియా యూనివర్సిటీ రిసెర్చ్ స్కాలర్ వీరమల్ల రామ్ నర్సింహా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహ లను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. వినాయక చవితి ఉత్సవాలను తమ వంతుగా సంప్రదాయల పరిరక్షణ తో పాటు సామాజిక బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పర్యావరణనికి ఏ మాత్రం హాని చేయని మట్టి గణపతిలను పూజించలని ఆయన కోరారు.చిపల పల్లి మహేష్, గట్టి వంశికృష్ణ, పెద్దపురం సాయి కిరణ్, భూక్యా రాజు, రవినుతాల సాయి కుమార్, శివ పాల్గొన్నారు.





# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ఆశీస్సులు, పటాన్చెరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో నిరంతరం ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్నట్లు తెలిపారు. వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



# సీ.ఎం సహాయనిధి నిరుపేదలకు కొండంత అండ

**కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్**

**షాద్ నగర్, విశాలభారతి:**సీ.ఎం సహాయనిధి ఆపద సమయంలో నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తుందని కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీ.ఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం ఎంపీపీ పంపిణీ చేశారు.ఎక్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన కె. సురేష్ రూ. ఒక లక్ష, కె. దశరథ్ రూ. 21వేలు, ఎం.కృష్ణయ్య రూ. 8వేలు,
అల్వాల్ గ్రామానికి చెందిన కె. అనూష రూ. 21వేలు, ఎ.మాధవి రూ. 18వేల ఐదు వందలు, ఎన్.గీత రూ. 24వేల ఐదు వందల రూపాయల చెక్కులను ఎంపీపీ అందించారు.కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు జమాల్ ఖాన్, బిఆర్ఎస్ నాయకులు సురేష్ యాదవ్, తిరుమల్ రెడ్డి శ్రీనివాస్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే ఇక యుద్ధమే

- **ఎమ్మార్పీఎస్ కేశంపేట మండలాధ్యక్షులు చిర్ర శ్రీను.**
- **7వ రోజుకు చేరుకున్న ఎమ్మార్పీఎస్ నిరాహారదీక్షలు.**

**షాద్ నగర్, విశాలభారతి:** ఈనెల 18 నుండి 22 వరకు కొనసాగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని లేనిచో కేంద్రంలోని బీజేపీ పార్టీతో ఇక యుద్ధమేనని ఎమ్మార్పీఎస్ కేశంపేట మండలాధ్యక్షులు చిర్ర శ్రీను అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలనే డిమాండ్ చేస్తూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష 7 వ రోజుకు చేరుకుంది.ఈసందర్భంగా చిర్ర శ్రీను మాదిగ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎంపీలు 18 నుడి 22వరకు జరుగు పార్లమెంట్ అత్యవసర సమావేశాల్లో SC రిజర్వేషన్ల వర్గీకరణపై గలమెత్తే విధంగా సీఎం కేసీఆర్ చొరవ తీసుకోవాలని అన్నారు. అలాగే పార్లమెంట్లో బిల్లు పెట్టి బిజెపి ఎస్ సి రిజర్వేషన్ల వర్గీకరణపై తన చిత్తశుద్ధి చాటుకోవాలని లేకుంటే పాలకులు తమ మోసాల చరిత్రనే తిరగరాసుకుంటే మాదిగల ఉపకులాలది త్యాగాల చరిత్ర అనేది మర్చిపోవద్దని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి చిర్ర రమేష్,నాయకులు కిష్టయ్య, రామచంద్రయ్య, జువ్వు నర్సింలు, డి.మహేష్, జె.శేఖర్ జువ్వ చంద్రయ్య, చిర్ర సాయిలు, జువ్వ కృష్ణయ్య, యాదయ్య, అల్వాల యాదయ్య, కొత్తపేట రాములు, వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







## ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలి

**గుజరాత్ సీఎల్పీ నేత అమిత్ చౌడ**

**పటాన్ చెరు,విశాలభారతి:** తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి సభలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని గుజరాత్ సీఎల్పీ లీడర్ అమిత్ చౌడ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రామచంద్రాపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమిత్ చౌడ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. 6 గ్యారంటీ పథకాలకు సంబంధించిన కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలు కరపత్రాలతో ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గడప గడపకు తిరిగి పంపిణీ చేస్తూ, ప్రజలకు పథకాలను వివరించాలన్నారు. తెలుగు రాష్ట్రంలో పార్టీ నష్టపోయిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ కోసం ఎందరో ప్రాణత్యాగాలు చేశారని, ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ అమరవీరుల కుటుంబాలను విస్మరించారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్ మోసగించారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో వచ్చేవి కాంగ్రెస్ ప్రభుత్వాలేనని చెప్పారు. ఈ సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ కైలాష్ కుమార్, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రామక్రిష్ణ రెడ్డి, పటాన్ చెరు కో ఆర్డినేటర్ శ్యామ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, పీసీసీ మెంబెర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రెసిడెంట్లు సుధాకర్ గౌడ్, వడ్డె క్రిష్ణ, పుట్ట నర్సింగ్, సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షుడు, టౌన్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, మున్సిపాలిటీ ప్రెసిడెంట్స్ శశిధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సి ప్రభాకర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్స్ శ్రీనివాస్, స్టేట్ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ నరసింహ, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, సంగారెడ్డి జిల్లా ఓబిసి సెల్ ప్రెసిడెంట్ మావీన్ గౌడ్, సంగారెడ్డి జిల్లా ఎస్సి సెల్ ప్రెసిడెంట్ యాదగిరి, అసెంబ్లీ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ మహేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కె.ఎస్.జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాం

- **ఇంటింటికి సంక్షేమ పథకాలు వివరిస్తూ,అభివృద్ధిని చూపిస్తూ ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర**
- **గచ్చిబౌలిలోని మధుర నగర్, ప్రశాంతి హిల్స్ కాలనీలో మూడవరోజు కొనసాగిన పాదయాత్ర**

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** ప్రజా సమస్యలే పరిష్కారంగా అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మధురానగర్ ప్రశాంతి హిల్స్ కాలనీలో మూడవరోజు జోరుగా కొనసాగిన పాదయాత్రలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా,జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభ్యర్థిగా మళ్లీ నన్ను ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయమని శేరిలింగంపల్లిలో భారీ మెజార్టీతో గెలిచి గులాబీ జెండా ఎగరవేస్తామన్నారు. గడచిన తొమ్మిదేళ్ల కాలంలో 9 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ముచ్చటగా మూడోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెడతానన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దాదాపు 90 శాతం అభివృద్ధి పనులు చేపట్టామని అక్కడక్కడ అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అందులో భాగంగా మధురానగర్ ప్రశాంతి హిల్స్ కాలనీలలో ప్రజా సమస్యలపై పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు,జలమండలి ట్రాన్స్కో అధికారులతో పాటు, గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్ గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు రాజు నాయక్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నం రాజు ముదిరాజ్,మంత్రి ప్రగడ సత్యనారాయణ,రమేష్ గౌడ్, జగదీష్,మల్లేష్,వినోద్,రాజు, నారాయణ,గోవింద్,శ్యాంలెట్ శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- **పాలమూరు ఎత్తిపోతలతో ఇబ్రహీంపట్నం సస్యశ్యామలం**
- **శివన్నగూడెం బ్యారేజీ ద్వారా 70వేల ఎకరాలకు సాగునీరు**
- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**



**తుర్కయంజాల్, విశాలభారతి:** పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతలతో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల్లో సస్యశ్యామలం కానున్నాయని, రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ సర్కార్ ఆలోచన చేస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం 49వ సర్వసభ్య సమావేశాన్ని బ్యాంకు చైర్మన్, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ ఎఫ్ఎస్‌సీఎస్‌ను డీసీసీబీలో విలీనం చేస్తే రైతులు మరింత లాభపడతారన్న ఉద్దేశంతో సొసైటీని అందులో కలిపామన్నారు. రైతులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని సంక్షేమాలు డీసీసీబీ ద్వారా అందుతాయని, తక్కువ వడ్డీకే రుణాలు తీసుకోవచ్చని సూచించారు. ప్రైవేటు బ్యాంకుల్లో వడ్డీ రేట్లు అధికంగా ఉండి... రైతుల నడ్డి విరిచేవని అన్నారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతలతో దక్షిణ తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందబోతోందని తెలిపారు. శివన్నగూడ రిజర్వాయర్ ద్వారా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం మండలాలకు సాగునీరు ఇస్తామన్నారు. గున్‌గల్, ఆరుట్లలోని అతి ఎత్తైన ప్రదేశంలో రిజర్వాయర్లు నిర్మిస్తామన్నారు. సుమారు 270 చెరువులను నింపి, 70వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, బ్యాంకు వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, బ్యాంకు డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, జక్క రాంరెడ్డి, కొంద్రు స్వప్న శ్రీనివాస్, చెక్క లక్ష్మమ్మ, కుతాడి నర్సింగరావు, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రమావత్ కల్యాణ్‌నాయక్, నాయకులు చెవుల దశరథ, పుల్లగుర్రం విజయానందరెడ్డి, మోహన్‌గుప్తా, గుండా ధన్‌రాజ్, మేతరి అశోక్, కొంతం యాదిరెడ్డి, కొల్లూరు నిరంజన్‌రెడ్డి, టి.వెంకటరెడ్డి, మేతరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు,ఉప్పలపాటి శ్రీకాంత్,మాజీ కార్పోరేటర్ మాధవరం రంగరావు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి శాలవతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందచేసి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి,చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర్, పోతుల రాజేందర్, చంద్రిక ప్రసాద్ గౌడ్, కాజా, నరేందర్ బల్లా ,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

**షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.**

**షాద్ నగర్,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు.మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్టేషన్ తిమ్మాపూర్, కుమ్మరిగూడలో రూ.4 కోట్లతో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాల కనుగుణంగా అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తున్నారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల వల్ల పల్లెలు, పట్టణాల రూపురేఖలు మారి కొత్త శోభను సంతరించుకుంటున్నాయని అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్,మున్సిపల్ కమిషనర్ వీరేందర్,కౌన్సిలర్స్ మాధవి గోపాల్ గౌడ్,జాండగూడెం అనితశ్రీనివాస్ గౌడ్,కమ్మరి జయమ్మ జనార్ధన చారి,మాదారం నరసింహ గౌడ్,ఎంపీటీసీ రాజేందర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ,మాజీ సర్పంచ్ ఏనుగు జనార్ధన్ రెడ్డి, మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు రమాదేవి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్,దేవేందర్ గౌడ్,మున్సిపాలిటీ బిసి సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగగళ్ళ శివకుమార్,శ్రీను చారి,జోగు బాలరాజ్,కరోళ్ళ లక్ష్మయ్య, బండి శ్రావణ్, నరసింహారెడ్డి,గణేష్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి జెరిపెటి జైపాల్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రం లోని అన్ని వర్గాల అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జెరిపేటి జైపాల్ అన్నారు. మంగళవారం శేరలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీకి చెందిన వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు, ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారిని కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల కలను, ఆకాంక్షలను,నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ అని, ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు.తెలంగాణను ఉన్నత స్థాయిలో చూడాలన్నదే ఆమె లక్ష్యమన్నారు. అందులో భాగంగానే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన తొలి క్యాబినెట్ లోనే 6 గ్యారంటీ హామీలను అమలు చేస్తామని గుర్తు చేశారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు.ఆరు గ్యారెంటీ హామీలను కచ్చితంగా అమలు చేస్తామని, వాటికి ఆకర్షితులై వివిధ పార్టీల నుండి భారీ ఎత్తున నాయకులు,కార్యకర్తలు,వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించి ఈ రాక్షస పాలనను తరిమి కొడుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్, డివిజన్ ఉపాధ్యక్షుడు ఎం. శ్రీనివాస్,నాయకులు ఖాజా అజీముద్దీన్,రాజేందర్, పోచయ్య,రేవెళ్ల రాజేష్,నాయకులు, కార్యకర్తలకు,తదితరులు పాల్గొన్నారు.





# వర్గ విభేదాలు, మత ఘర్షణలే మోడీ,అమిత్ షా మంత్రంగాలు

- **దేశానికి మణిపూర్ మారణహోమం మంచిది కాదు.**
- **మణిపూర్ కుట్ర వెనుక బిజెపి రహస్య ఎజెండా.**
- **బిజెపితో బీఆర్ఎస్ దోస్తానా చేస్తే తెలంగాణకు ప్రమాదమే.**
- **మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి సీఎల్పీ నేత ఒక్రమ్ ఇబోబి సింగ్**

**షాద్ నగర్,విశాలభారతి:** మణిపూర్ లో ఇటీవల చెలరేగిన ఘర్షణలు ఇంకా కొనసాగుతున్నాయి.. కేంద్రం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఘర్షణలు అదుపులోకి రావడం లేదు. ఇందులో రెండు వందల మందికి పైగా పౌరులు ఇప్పటికే చనిపోయారు. వందల సంఖ్యలో మహిళలు, చిన్నారులు గాయపడ్డారు. అయినా ఘర్షణలు మాత్రం తగ్గలేదు. కేంద్రంతో పాటు మణిపూర్ ప్రభుత్వం కూడా ఆంక్షలు విధించినా, ఘర్షణల పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం విచారణకు ఆదేశించి దర్యాప్తు చేయిస్తున్నా ఘర్షణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అయితే వీటిపై ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా మాత్రం మౌనం వహిస్తున్నారని మణిపూర్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సీఎల్పీ నేత ఒక్రమ్ ఇబోబి సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ లో టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి "వీర్లపల్లి శంకర్" ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి ఒక్రమ్ ఇబోబి సింగ్, ఆయన సతీమణి మణిపూర్ ఎమ్మెల్యే లండోక్ ఇంటింటికి తిరిగి ప్రజలకు స్వయంగా ప్రచారం చేశారు. ఫరూక్ నగర్ ప్రాంతంలో పలువురు ప్రజలను కలుసుకొని వారు ఈ పథకాల గురించి వివరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ తర్వాత రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్లో జరిగిన మీడియా సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి ఒక్రమ్ ఇబోబి సింగ్ మాట్లాడుతూ.. నేటి వరకు మణిపూర్ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులోకి రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదంతా



బిజెపి రాజకీయ రహస్య ఎజెండా అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే 2500 మందిని అతి దారుణంగా చంపేశారని, అదే విధంగా రాష్ట్రంలో 6 వేల మారణాయుధాలు ఏకే 47, ఇతర రైఫిల్స్ తదితర ఆయుధాలను ఎత్తుకెళ్లారని రాష్ట్రంలో మత ఘర్షణలు, వర్గ విభేదాలు పెట్రేగిపోతున్నాయని వీటిని అక్కడి ప్రభుత్వమే ఆపకుండా ఇంకా ఎక్కువయ్యేలా చేస్తుందని ఆరోపించారు. సమస్యలు సద్దుమణిగేలా చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని దీంతో అక్కడ శాంతిభద్రతలు క్షీణించి భయానక వాతావరణం నెలకొందని, ఇదంతా దేశవ్యాప్తంగా ప్రజలకు తెలుసని అన్నారు. దేశానికి మణిపూర్ మారణహోమం మంచిది కాదని ఆయన అన్నారు. తప్పకుండా ప్రధాని మోడీ హోంశాఖ మంత్రి అమిత్ షా దీని పర్యవసనం అనుభవించక తప్పదని అన్నారు. భారతదేశం అన్ని మతాలకు వర్గాలకు పుట్టినిల్లు అని ఇక్కడ ఇప్పుడు రాజ్యహింస మొదలైందని అన్నారు. సుప్రీంకోర్టు జోక్యంతో మణిపూర్ రాష్ట్రంలో కొంత మార్పు వచ్చినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం శాంతి భద్రతలను అదుపులోకి తీసుకురావడంలో ఘోర వైఫల్యం చెందారని అన్నారు. బిజెపి రహస్య ఎజెండా చంపండి లేదా చావండి అనే సిద్ధాంతంతో మణిపూర్ లో ముందుకు సాగుతుందని, అందుకే మణిపూర్ లో హింస పెట్రేగిపోతుందని ఆయన అన్నారు. మోడీ అమిత్ షా నిజాయితీపరులైతే మణిపూర్ లో హింసను వెంటనే ఆపాలని అన్నారు. భారతదేశంలో గొప్ప సైనిక, మిలటరీ వ్యవస్థ ఉందని ఎందుకు మణిపూర్ లో శాంతి భద్రతలను అదుపులోకి తీసుకురాలేకపోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. రాజకీయ స్వార్థాల కోసమే మణిపూర్ ప్రజల మధ్య చిచ్చు పెట్టారని మాజీ ముఖ్యమంత్రి అన్నారు.

మణిపూర్‌లో 200 మందికి పైగా మరణాలకు, వందలాది మంది నిర్వాసితులు కావడానికి కారణమైన హింసను అడ్డుకునే విషయంలో కేంద్రం తక్షణం జోక్యం చేసుకోవాలని కోరారు.

**బిజెపితో బీఆర్ఎస్ జాగ్రత్తగా ఉండాలి.**

భారతీయ జనతా పార్టీతో తెలంగాణ సర్కార్ కుమ్మక్కై ఉందని అన్నారు. దేశంలో మత విద్వేషాలు వర్గ విభేదాలను ప్రాంతీయ అసమానతలను సృష్టించి రాజకీయ పబ్బం గడపాలనుకుంటున్న కేంద్ర ప్రభుత్వంతో తెలంగాణ ప్రభుత్వ దోస్తీ జాగ్రత్త అంటూ ఆయన హెచ్చరికలు జరిచేశారు. తమ రాష్ట్రమైనా మణిపూర్ లో ఇలాంటి హింసను ప్రేరేపించారని వారితో దోస్తానా చేస్తే తెలంగాణ పరిస్థితి కూడా అలాగే మారుస్తారని వర్గ, మత వైశాల్యాలను సృష్టిస్తారని హెచ్చరించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం లేదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని విధాల ఆరు గ్యారెంటీల హామీతో పాటు ఇతర సంక్షేమం కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తమ అధినేత్రి సోనియా గాంధీ ఇక్కడి మహిళల సంక్షేమం కోసం పెద్దపీట వేశారని, వారి సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని అన్నారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో జారీ చేస్తే ఇక వెనక్కి చూసుకునే ప్రసక్తి లేదని ఆ విధంగా మహిళలకు రైతులకు విద్యార్థులకు ప్రజలకు అన్ని వర్గాలకు సమాన న్యాయమైన పాలన దక్కుతుందని అన్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ఆయన నాలుగు కుటుంబాలు బాగుపడ్డాయని అన్నారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చి చూపిస్తామని మాజీ ముఖ్యమంత్రి ఒక్రమ్ ఇబోబి సింగ్ అన్నారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (చెన్నై) అమీర్ ఖాన్, వీర్లపల్లి శంకర్, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ చెన్నయ్య, బాలరాజు గౌడ్, ముబారక్ అలీ, ముబీన్ ఖాన్ , పురుషోత్తం రెడ్డి, బాదేపల్లి సిద్ధార్థ, చల్లా శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి పూజలో ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ప్రశాంతి హిల్స్ మధుర నగర్ లలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా తో కలిసి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నం రాజు, మంత్రిప్రగాఢ సత్యనారాయణ, రమేష్ గౌడ్,జగదీష్,మల్లేష్, వినోద్,రాజు,నారాయణ, గోవింద్,శ్యామ్ లెట్ శ్రీనివాస్, నవా



జ్ ,సుధీర్ సతీష్,ఖాదర్, అనిల్,మహేందర్, ఫయాజ్, విజయలక్ష్మి,సుగుణ, బాలమణి,అరుణ,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## 12 వ రోజు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి పరీక్షల శిబిరం

- **ఆర్థికంగా వెనుకబడిన వారిని అన్ని విధాలుగా ఆదుకోవడమే సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ప్రత్యేకత**
- **ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్**
- **వృద్ధులు,వికలాంగులకు, విద్యార్థులకు,సందయ్య మెమోరియల్ ట్రస్ట్ పెద్దపీట**
- **ట్రస్ట్ సెక్రటరీ రవి కుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడమే ఏకైక లక్ష్యమని సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ అన్నారు. మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ జన్మభూమి కాలనీ గ్రౌండ్, కమలమ్మ బస్తీ,శివమ్మ బస్తీ,దత్తాత్రేయ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీవాసుల సౌలభ్యం కోసం సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్,ట్రస్ట్ సెక్రెటరీ రవికుమార్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకొని వారికి నాణ్యమైన విద్య,వైద్యం అందించడానికి తమ వంతు బాధ్యతగా ట్రస్ట్ స్థాపించి అనేక సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కాలనీవాసులు,బస్తీవాసులు మా సేవలు సద్వినియోగం చేసుకోని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. ట్రస్ట్ తరపు నుండి రాష్ట్రంలో అనేకమంది నిరుపేదలు,అభాగ్యులకు, సేవలందిస్తున్నామన్నారు. ఇకనైనా ప్రభుత్వం విద్యా, వైద్య పై దృష్టి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నరసింహచారి,వెంకటస్వామి రెడ్డి,నర్సింగ్ యాదవ్,కుమార్ యాదవ్,ఆంజనేయులు యాదవ్,కృష్ణ గౌడ్,సందీప్ గౌడ్,ఎత్తరి రమేష్,రవీందర్ రెడ్డి,సాయిరాం ,సుంకయ్య, రాయల్ కిరణమ్మ ,సైదమ్మ , అనూష తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల పాలిట వరం

**కందాడి నరేందర్ రెడ్డి**

**మేడ్చల్,విశాలభారతి:** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన మైసనోళ్ల సత్తమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకోగా వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ పెట్టుకోగా కుండ్ల పోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మధుర లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, మంత్రి మల్లారెడ్డి, చొరవతో ప్రజల సంక్షేమ ప్రజా ఆశీర్వాదం అనే సంకల్పంతో వైద్య ఖర్చు నిమిత్తం 55,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కును కండ్లకోయ గ్రామ మాజీ సర్పంచ్ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందడి నరేందర్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎస్ రవీందర్ గౌడ్, కర్రోల్ల స్వామి, బిసి సెల్ అధ్యక్షులు రాజేందర్ ముదిరాజ్, తొమ్మిదవ వార్డు అధ్యక్షులు వై. శ్రీనివాస్, యువ నాయకులు శివ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, పలువురు పాల్గొన్నారు..

## మహిళలకు నిజమైన స్వాతంత్రం వచ్చింది

- **33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ప్రధాన మంత్రి మోదీ కి శేరిలింగంపల్లి ప్రజల తరపున ధన్యవాదాలు**
- **మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో మహిళలకు నిజమైన స్వాతంత్రం వచ్చింది మోదీ ప్రభుత్వం హయాంలోనే అని చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నూతరెడ్డి అన్నారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించి నారీ శక్తిని మోడీ చాటారన్నారు. ఈ సందర్భంగా నవతారెడ్డి మంగళవారం హామీ మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో ముందుకుపోతున్న సందర్భంలో రాజకీయంగా మగవారే ఆధిపత్యం చేలాయిస్తూ చట్ట సభల్లో కేవలం10 శాతం కూడా మహిళలు లేకుండా రాజకీయ రంగంలో మహిళల్ని రాజకీయ వెనుకబాటుకు గురి చేస్తున్న సమయంలో మోడీ ఎంతో ధైర్య సహసలతో మహిళలు కూడా రాజకీయంగా మగవారితో దీటుగా ఎదగాలని చట్ట సభల్లో 33 శాతం మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించడం ఎంతో ధైర్య సహసలతో కూడుకున్న నిర్ణయమన్నారు.దేశ మహిళలందరు మోదీకి కృతజ్ఞతలు తెలియచేస్తున్నారన్నారు. మహిళలు రాజకీయాల్లో రావటంతో చట్ట సభల్లో అవినీతి,అక్రమాలు,హింస తగ్గుముఖం పడతాయన్నారు. జనాభాలో సగం ఉన్న మహిళలకు చట్ట సభల్లో అడుగుపెట్టే అవకాశం కల్పించిన బీజేపీ ప్రభుత్వానికి, మోదీకి,నారిలోకం నీరాజనాలు పడుతున్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళ అంతా బిజెపికి పట్టం కట్టాలని ఆమె కోరారు.



## అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించండి

**బీసీ ఐక్యవేదిక చైర్మన్**
**బేరి రామచందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని బీసీ ఐక్యవేదిక చైర్మన్ బేరి రామచందర్ యాదవ్ అన్నారు. మంగళవారం ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ నాయకులతో కలిసి ఆయన కేరులింగంపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు కి వినతి పత్రాన్ని అందజేశారు.శేరిలింగంపల్లి మండల పరిధిలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరితగతిన అర్హులందరికీ అందజేసి పంపిణీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్,బీసీ నాయకులు వెంకటేష్,సుధాకర్,పరమేష్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.





## బోడుప్పల్ లో సి సి రోడ్లు పునరుద్ధరణ

**శంకుస్థాపనలు చేసిన మంత్రి మల్లారెడ్డి**

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ లో సి. సి.రోడ్లు పునరుద్ధరణ కోసం 20 లక్షల అంచనా వ్యయంతో మంత్రి మల్లారెడ్డి శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి. డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్. బిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి. కార్పొరేటర్ చీరాల నరసింహ. కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో బండి రమేష్



**శేరిలింగంపల్లి విశాల భారతి** : మియాపూర్ లోని ఎఫ్ సి ఐ ఎంప్లాయిస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భాద్రపద శుక్లపక్ష చతుర్థి నాడు వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు. అందులో భాగంగా నవ రాత్రుల్లో పూజలను వైభవంగా నిర్వహించి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.అలాగే నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వాహకులు పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శివశంకర్, విజయ్ కుమార్,రాకేష్, బాబురావు,శశికాంత్, మహమ్మద్ సలీం,తెప్ప బాలరాజు,కాకర్ల అరుణ, ఉమేష్,వెంకటేశ్వరరావు, ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## భవిష్యత్ కార్యాచరణ పై బీసీ ఐక్యవేదిక సమావేశం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** భవిష్యత్ కార్యాచరణ, ప్రణాళికలపై బీసీ ఐక్యవేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మియాపూర్ లోని కార్యాలయంలో సమావేశం అయ్యారు.ఈ మేరకు 33 శాతం మహిళా రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో స్వాగతించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు వారి దామాషా ప్రకారం 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, అలాగే ఎస్సీ,ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం వారి వాటా కల్పించాలని కోరుతూ డిమాండ్ చేశారు.ఎన్నో ఏళ్లుగా బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరుతున్న నేటికీ అది కార్యరూపం దాల్చడం లేదని విచారం వ్యక్తం చేశారు. దీనిపై కూడా కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు చొరవ తీసుకొని ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. అప్పుడే 54 శాతం ఉన్న బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి బీసీ అధ్యక్షులు అడ్వకేట్ రమేష్,మియాపూర్ బీసీ అధ్యక్షులు నరసింహులు ముదిరాజ్,బీసీ నాయకులు సురేష్,వంశీకృష్ణ,వెంకట్, శ్రీరామ్ యాదవ్, రవీందర్ యాదవ్,పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

విశాలభారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
07
బుధవారం,
20 సెప్టెంబర్ 2023
హైదరాబాద్



## మానవత్వం చాటిన కుండ భానుచందర్

**మేడ్చల్, విశాలభారతి:** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని అయోధ్య చౌరస్తా లో ఎక్సెల్ బైక్ ను డికొట్టిన టిప్పర్ లారీ, ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయలై పడి ఉండడంతో అట్టుగా వెళ్తున్న గుండ్లపోచంపల్లి మున్సిపల్ 5వ వార్డు యువ నాయకుడు కుండ భానుచందర్ మానవతా దృక్పధంతో స్పందించి అంబులెన్స్, మరియు పోలీస్ వారికి సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు, గాయపడిన వారు మేడ్చల్ లోని ఒక గోదాం లో పని ముగించుకుని, మళ్ళీ దూలపల్లి లో గల మరొక్క గోదాం దగ్గరికి వెళ్తుండ గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి లోని అయోధ్య చౌరస్తా దగ్గర ఈ ఘటన జరిగిందని కుండ భానుచందర్ అన్నారు.ఈ సందర్భంగా భానుచందర్ మాట్లాడుతూ నిత్యం మనం ఎన్నో రోడ్డు ప్రమాదాలు మన కండ్ల ముందు చూస్తూ ఉంటాం, ఊరుకుల పరుగుల జీవితాలో ఎవరు ఎవరిని పట్టించుకోము, కాని ప్రతిఒక్కరు మానవతా దృక్పధంతోస్పందించి వారికి సహాయం చేయాలని కుండ భానుచందర్ కోరారు. అలా చేయడంతో ఒకరి ప్రాణం కాపాడిన వారిమి అవుతామని పేర్కొన్నారు.



## టీఎన్జీవోస్ఆధ్వర్యంలో నాలుగో రోజు ఆందోళన

**కల్పనాకాంటేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**విశాలభారతి, హైదరాబాద్ :** టీఎన్జీవోస్ హైదరాబాద్యూనియన్అధ్యక్షుడు ముజీబ్ హుసేనీ ఆధ్వర్యంలో నాలుగోరోజు ఎస్టీసీడీ టీసీవో యూనిట్ఆవరణలో మధ్యాహ్నం ప్రదర్శన చేశారు. డాక్టర్ కల్పనా కాంటే పై త్వరగా చర్యలు తీసుకోవాలని, ఆమె వేధింపులకు ఉద్యోగులు తీవ్రస్థాయిలో కుంగిపోతున్నారని ముజీబ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డ్యూటీ కి హాజరైన డాక్టర్ కల్పనా కాంటే ను ఆమె చాంబర్లో కలిశామన్నారు. తాను ఏ తప్పు చేయలేదని సమర్ధించుకుంటూ పశ్చాత్తాపం లేకుండా మాట్లాడుతోందని, కింద స్థాయి ఉద్యోగుల మీద తప్పుదోవ చూపిస్తోందన్నారు. హైదరాబాద్ డీఎంహెచ్వో డాక్టర్ వెంకటి, డాక్టర్ కల్పనా కాంటే వైఖరి పై తక్షణమే స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్, జీపీఎఫ్లోన్, ఈఎల్స్, బస్సు పాస్ పై సంతకం కూడా చేయడం లేదన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్కార్యాచరణ మరో రెండు రోజుల్లో ప్రకటిస్తామని ముజీబ్అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కే.ఆర్. రాజకుమార్, సభ్యుడు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్, వైదిక్ శస్త్ర, ముఖీం ఖురైషి, నాలుగో తరగతి రాష్ట్ర నాయకులు ఖాదర్ బిన్ హసన్, డిస్ట్రిక్ట్టీబీ కంట్రోల్ యూనిట్ ఉద్యోగులు, హెల్త్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, మానసిక వైద్యశాల ఉద్యోగులు, ఛాతి వైద్యశాల ఉద్యోగులు, ఆయుష్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, తెలంగాణ వక్ఫ్ బోర్డ్ మరియు ఐటిఐ కళాశాల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వంజరి సంఘంలో నవరాత్రి వేడుకలు



**తార్నాక,విశాలభారతి:** వినాయక చవితిని పురస్కరించుకొని తెలంగాణ వంజరి సంఘం ఆధ్వర్యంలో తార్నాకలోని రాష్ట్ర కార్యాలయంలో గణనాథుని ప్రతిష్టించి చవితి నవరాత్రి వేడుకలను ఘనంగా ప్రారంభించుకున్నారు. ప్రత్యేక అలంకరణతో మండపాన్ని ఏర్పాటు చేసుకొని గణనాథుని ప్రతిష్టించుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కాలేరు నరేష్, ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్, కాలేరు విశ్వనాథం,తిండేరు అమరు,కరిపే ప్రవీణ్, రాఘవేందర్, రవీందర్ కాశీనాథ్, కార్యాలయ కార్యదర్శి పెట్టేరు రాజు హాజరై వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ వంజరి కులస్తుల స్థితిగతులు, ఆర్థిక అభివృద్ధిపై అక్టోబర్ 2న తెలంగాణ వంజరి సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.

## మీడియాని అడ్డం పెట్టుకొని దొరికిన కాడికి దోపిడి

- **విలేకరి ముసుగులో వసూళ్లకు పాల్పడుతున్న ఘనుడు**
- **సెల్లార్, పెంట్ హౌస్ ఏ నిర్మాణమైన తన అనుమతి తప్పనిసరి**
- **నిస్సహాయులుగా పట్టణ ప్రణాళిక అధికారులు**
- **నోటీసులకే పరిమితం.?**







**మేడ్చల్,విశాలభారతి:** విలేఖరి అంటే సమాజానికి మార్గ నిర్దేశి అని అర్థం సామాన్య ప్రజలు ఏ విషయాన్ని నమ్మాలి అన్న ధృవీకరించుకోవాలన్నా అన్నిటినీ తెలియజేసేది విలేకరులు మాత్రమే కానీ ఆ పదానికి అర్థమే మార్చిన ఘనుడు పక్క రాష్ట్రం నుంచి వలస వచ్చినా అల్వాల్లో ఆయన అందరికీ స్థానికునిగా సుపరిచితుడు వసూళ్లు చేయడంలో మాస్టర్ ఆయనకు సాటి ఇంకెవరూ లేరు అంటే ఆయన ఎక్కడ వసూళ్లకు పోయిన పైసల వర్షం కురవాల్సిందే లేకపోతే వాళ్ల పని అంతే ఎవరైనా అతనికి సహకరించాల్సిందే లేకుంటే వారికి అధికారుల ద్వారా చుక్కలు చూపిస్తాడు. ఎమ్మెల్యే మనిషిని అంటూ బెదిరింపులకు పాల్పడతాడు. నేను చెప్పానంటే అంతే ఫైనల్ ఎవ్వరు వచ్చిన నా పేరు చెప్పండి వారు వెళ్ళిపోతారు అంటూ ఒకరిద్దరూ చిన్న విలేకరులతో వసూల్లు చేసుకుంటూ అల్వాల్ లో మీడియాకు ఉన్న పేరుని సర్వనాశనం చేస్తూన్నాడు. అతని స్వప్రయోజనం కోసం ఇష్టానుసారంగా వ్యవహరిస్తు ఇతర రిపోర్టర్ల పై పెత్తందారీగా కేసులు పెట్టిస్తానంటు బెదిరింపులకు పాల్పడుతున్నాడు. అల్వాల్ లో ఆయన పేరు చెప్తేనే వసూళ్లకు రారాజుగా మారింది. ఎవరైనా సరే ఇవ్వాలి అంటే ఇతన్ని సంప్రదించాల్సిందే లేకపోతే వాళ్ళ పని అంతే.

అనధికారిక నిర్మాణం అంటూ అధికారులు రెండుసార్లు నోటీసులు ఇచ్చినా తనది అనుకుంటే ఎమ్మెల్యేని సైతం బురిడీలో వేసుకుంటారు. ఇందుకు ఉదాహరణ ఇటీవల అల్వాల్ ప్రధాన రోడ్డులో ఓ బకెట్ బిర్యానీ రెస్టారెంట్ ఓపెనింగ్. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు అల్వాల్ హిల్స్ లో అక్రమాలంటూ నూతనంగా వచ్చిన కమిషనర్ ను సైతం బుట్టలో వేసుకునే ప్రయత్నం చేశాడు. కానీ తన ఇంటి ముందరే తన ప్రోద్బలంతో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల వైపు మాత్రం కన్నెత్తి చూడకుండా కప్పిపుచ్చుతున్నాడు. ఇతని వేధింపులు తాళలేక గతంలో ఓ కాలనీ వారు విలేకరులకు తమ కాలనీలో ప్రవేశం లేదంటూ నోటీసు బోర్డులు పెట్టారంటే నిత్య తీవ్రతని అర్థం చేసుకోవచ్చు. ఇతని బాగోతాలు తెలియాలంటే ఈ బిల్డింగ్ లకు సంబంధించిన యజమానులను కలిస్తే మీకు స్పష్టంగా అర్థం అవుతుంది ఇలాంటి ఉదాహరణలు ఇంకెన్నో ఉన్నయని స్థానికులు అంటున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి


- **నెలకు జీతం 26,000 ఇవ్వాలి**
- **ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా అందించాలి**
- **తహసిల్దార్ కార్యాలయం ఎదుట వినుత్న రీతిలో నిరసన తెలిపిన అంగన్వాడి టీచర్లు**
- **అధికపని భారం ఒత్తిడి నుంచి మాకు విముక్తిని ప్రసాదించాలి**



**మూడు చింతలపల్లి,విశాలభారతి:** అంగన్వాడి టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని తహసిల్దార్ కార్యాలయం ఎదుట వినుత్న రీతిలో ధర్నా నిర్వహించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యల విముక్తిని కోరుతూ, తమకు కావాల్సిన వసతుల కోసం పాట రూపంలో రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. మాకు కావాల్సిందల్లా ఉద్యోగ భద్రత. కావాలి వేతనం 26,000 చెల్లించాలి, ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న అన్ని వసతులను మాకు కల్పించాలి ,జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా ఐదు లక్షలు, ఇవ్వాలి ఉద్యోగ విరమణ సమయంలో జీవితంలో సగం పెన్షన్ రూపంలో మాకు ఇవ్వాలి. అని అంగన్వాడీ టీచర్లు అంత ఏకమై రేపు కలెక్టరేట్ ని ముట్టడించడం తత్యం ఇప్పటికైనా కేసీఆర్ ముఖ్యమంత్రి కళ్ళు తెరిచి అందరికీ ఎలా అయితే రెగ్యులర్ చేశారో మమ్మల్ని కూడా అలాగే చేయాలి. మాకు అన్ని వసతులు కల్పిస్తేనే ఉద్యోగాల్లు చేసేది. లేకపోతే మాకు న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం అపే ప్రసక్తే లేదు అని అంటున్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు కేంద్ర క్యాబినెట్ ఆమోదించడం చారిత్రాకం

**బిజెపి మహిళా మోర్చా సిటీ ఉపాధ్యక్షురాలు కొలను పద్మజ.**



**ముషీరాబాద్,విశాల భారతి:** మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్ర క్యాబినెట్ ఆమోదించడం చారిత్రక నిర్ణయమని బిజెపి మహిళా మోర్చా సిటీ జిల్లా ఉపాధ్యక్షురాలు కొలను పద్మజ పేర్కొన్నారు. మంగళవారం చిక్కడపల్లిలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పది సంవత్సరాలుగా బిజెపి పార్టీ కమిటీల్లో 33% రిజర్వేషన్లను అమలు చేసి తన చిత్తశుద్ధి చాటుకుందని తెలిపారు. ఆర్థిక విదేశీ వ్యవహారాలు, రక్షణ లాంటి కీలక శాఖలను సైతం మహిళలకు కేటాయించిందని గుర్తు చేశారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు పత్రాలు చించి పారేసిన పార్టీలతో పొత్తులు పెట్టుకుంటూ సొంత పార్టీలో ఏ ఒక్క కమిటీలో మహిళకు స్థానం ఇవ్వనటువంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. మహిళా బిల్లుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులే పురుడు పోచినట్లుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరం, హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్టులో ఏడుగురు మహిళలకు మాత్రమే అవకాశం ఉందని అంటే ఆరు శాతం చోటు కల్పించారని ఎద్దేవా చేశారు. ఏదైనా మంచి జరుగుతుందని తెలిస్తే క్రెడిట్ కొట్టేయడానికి బిఆర్ఎస్ ఎప్పుడు ముందంజలో ఉంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రఫూల్ రామ్ రెడ్డి పాల్గొన్నారు.